## శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి తెప్పోత్సవంలో అపశృతి



- బోగోలు మండలం కొండ బిట్రగుంటలో ఘటన
- భక్తులు ఒక్కసారిగా ఎక్కడంతో తెప్ప మునక
- స్వామివారిని సురక్షితంగా బయటకు తీసిన భక్తులు

నెల్లూరు, మార్చి 5 :నెల్లూరు జిల్లా బోగోలు మండలం కొండ బిట్రగుంటలో జరుగుతున్న శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో గురువారం అపశృతి చోటుచేసుకుంది. తెప్పోత్సవం సందర్భంగా భక్తులు ఒక్కసారిగా తెప్పపైకి ఎక్కడంతో అది పుష్కరిణిలో ఒకవైపు మునిగిపోయింది. ఈ ఘటనతో అక్కడ కొంతసేపు ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. అయితే స్వామివారి విగ్రహాన్ని వెంటనే సురక్షితంగా కిందకు దించడంతో ఎలాంటి ప్రమాదం జరగలేదు. ఆలయ అధికారులు, భక్తులు కలిసి వెంటనే పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చారు. తెప్ప ఒకవైపు మునిగిపోవడంతో స్వామివారిని భక్తులు చేతులతో మోస్తూ ఊరేగింపుగా తీసుకెళ్లారు. భక్తుల సహకారంతో కార్యక్రమాన్ని కొనసాగించారు. ఈ ఘటనలో ఎవరూ గాయపడలేదని అధికారులు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో ఒక్కసారిగా తెప్పపైకి ఎక్కడం వల్లే ఈ ఘటన జరిగినట్లు ప్రాథమిక సమాచారం వెల్లడైంది.

## పామర్రులో జనసేన సభ్యత్వ నమోదు సమావేశం



- ఉద్యమి కార్యక్రమంపై దిశానిర్దేశం
- కార్యకర్తలు, సాధక్‌లతో సమావేశం
- సభ్యత్వాల పెంపుపై చర్చ

పామర్రు, మార్చి 5 : జనసేన పార్టీ అధ్యక్షుడు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు పామర్రు నియోజకవర్గంలో ఉద్యమి సభ్యత్వ నమోదు కార్యక్రమానికి సంబంధించి సమావేశం నిర్వహించారు. జనసేన పార్టీ కార్యకర్తలు, నాయకులు మరియు సాధక్‌లతో ఈ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. గ్రామాలు, వార్డుల స్థాయిలో సభ్యత్వాలను పెంచేందుకు అనుసరించాల్సిన విధానాలపై నాయకులు కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. పార్టీ బలోపేతానికి ఉద్యమి సభ్యత్వ కార్యక్రమం కీలకమని నాయకులు పేర్కొన్నారు. ప్రతి కార్యకర్త గ్రామస్థాయిలో ప్రజలను కలుసుకుని సభ్యత్వాలను నమోదు చేయించాలని సూచించారు. సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి అందరూ సమన్వయంతో పనిచేయాలని నాయకులు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జనసేన పార్టీకి చెందిన కార్యకర్తలు, నాయకులు మరియు సాధక్‌లు పాల్గొన్నారు.

## అహుడా కార్యాలయంలో గ్రీవెన్స్


- ప్రజల అర్జీలు స్వీకరించిన చైర్మన్
- మౌలిక సదుపాయాల అభివృద్ధిపై సమీక్ష

అనంతపురం, మార్చి 5 : అహుడా కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ కార్యక్రమంలో ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో అహుడా చైర్మన్ టీ.సీ. వరుణ్, వైస్ చైర్పర్సన్ మరియు జాయింట్ కలెక్టర్ విష్ణు చరణ్ పాల్గొన్నారు. ప్రజలు వివిధ సమస్యలకు సంబంధించిన అర్జీలను అధికారులకు సమర్పించారు. ఈ సందర్భంగా ప్రతి అర్జీని పరిశీలించి త్వరితగతిన పరిష్కారం చూపాలని చైర్మన్ టీ.సీ. వరుణ్ అధికారులకు ఆదేశించారు. అనంతరం అహుడా కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. అహుడా పరిధిలోని ఎంఐజి లేఔట్లలో అభివృద్ధి పనులు మరియు మౌలిక సదుపాయాల కల్పనను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. అనంత నగరంలో పింక్ టాయిలెట్లు, స్విమ్మింగ్ పూల్ నిర్మాణానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని చెప్పారు. అలాగే అక్రమ లేఔట్లపై పంచాయతీ కార్యదర్శులతో కలిసి కఠిన చర్యలు తీసుకోవాలని చైర్మన్ టీ.సీ. వరుణ్, వైస్ చైర్పర్సన్ విష్ణు చరణ్ అధికారులకు ఆదేశించారు.

# సంగీతంతో ప్రపంచాన్ని కలిపిన స్వరం

- రెగ్గే సంగీతానికి ప్రపంచ గుర్తింపు తెచ్చిన కళాకారుడు
- సంగీతం ద్వారా సామాజిక సందేశాల ప్రసారం
- శాంతి, సమానత్వానికి మార్లీ స్వరం

హైదరాబాద్, మార్చి 5 : ప్రపంచ ప్రసిద్ధ సంగీతకారుడు బాబ్ మార్లీ జయంతి సందర్భంగా ప్రపంచవ్యాప్తంగా ఆయన అభిమానులు ఘనంగా స్మరించుకుంటున్నారు. రెగ్గే సంగీతాన్ని ప్రపంచవ్యాప్తంగా ప్రాచుర్యం పొందేలా చేసిన గొప్ప కళాకారుడిగా మార్లీ గుర్తింపు పొందారు. సంగీతాన్ని కేవలం వినోదంగా కాకుండా, సమాజానికి సందేశం ఇచ్చే సాధనంగా ఉపయోగించిన అరుదైన గాయకుడిగా ఆయన చరిత్రలో నిలిచారు. జమైకాలో జన్మించిన బాబ్ మార్లీ, సాధారణ కుటుంబం నుంచి వచ్చి ప్రపంచ సంగీత వేదికపై ప్రత్యేక స్థానాన్ని సంపాదించారు. తన గానంతో మాత్రమే కాకుండా, తన ఆలోచనలతో కూడా కోట్లాది మంది అభిమానులను ప్రభావితం చేశారు. స్వేచ్ఛ, సమానత్వం, శాంతి వంటి విలువలను ఆయన పాటల ద్వారా ప్రపంచానికి పరిచయం చేశారు. అందుకే మార్లీ పాటలు కేవలం సంగీతం కాదు, ఒక ఉద్యమంలా భావించబడతాయి. రెగ్గే సంగీతాన్ని ప్రపంచవ్యాప్తంగా ప్రాచుర్యం పొందేలా చేయడంలో మార్లీ కీలక పాత్ర పోషించారు. ఆయన ఆల్బమ్‌లు, పాటలు అనేక దేశాల్లో ప్రజాదరణ పొందాయి. యువతలో ఆయనకు ప్రత్యేక స్థానం ఏర్పడింది. సామాజిక అసమానతలు, వర్ణ వివక్ష వంటి సమస్యలను తన పాటల ద్వారా వ్యక్తం చేసి ప్రపంచ దృష్టిని ఆకర్షించారు. మార్లీ సంగీతం కాలాన్ని



దాటిపోయే శక్తిని కలిగి ఉంది. దశాబ్దాలు గడిచినా ఆయన పాటలు ఇప్పటికీ ప్రపంచవ్యాప్తంగా వినిపిస్తూనే ఉన్నాయి. సంగీతం ద్వారా ప్రజలను కలిపే శక్తి ఎంత గొప్పదో మార్లీ తన జీవితంతో చూపించారు. ఆయన స్వరం శాంతి, ప్రేమ, ఐక్యతకు ప్రతీకగా నిలిచింది. ప్రపంచవ్యాప్తంగా ఆయన జయంతి సందర్భంగా సంగీత కార్యక్రమాలు, ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఆయన పాటలను వినిపిస్తూ అభిమానులు ఆయనను స్మరించుకుంటున్నారు. సామాజిక సందేశాలతో కూడిన ఆయన సంగీతం ఇప్పటికీ అనేక తరాలను ప్రభావితం చేస్తూనే ఉంది. మొత్తంగా చూస్తే, బాబ్ మార్లీ కేవలం ఒక గాయకుడు మాత్రమే కాదు. సంగీతాన్ని సామాజిక మార్పుకు సాధనంగా ఉపయోగించిన ఒక ఉద్యమకారుడు. ఆయన జయంతి సంగీతం, శాంతి, సమానత్వం విలువలను మరోసారి ప్రపంచానికి గుర్తుచేసే సందర్భంగా నిలుస్తోంది.

## మన్రేగా పరిరక్షణ యాత్రలో షర్మిల




- కన్నెవీడులో రచ్చబండ కార్యక్రమం
- శ్రామికుల సమస్యలు తెలుసుకున్న షర్మిల
- ఉపాధి హామీ చట్ట పునరుద్ధరణకు మద్దతు కోరింపు

జగ్గయ్యపేట, మార్చి 5 :మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్ట పరిరక్షణ యాత్రలో భాగంగా కాంగ్రెస్ నాయకురాలు వైఎస్ షర్మిల ఎన్‌టీఆర్ జిల్లాలో పర్యటించారు. జగ్గయ్యపేట నియోజకవర్గంలోని వత్సవాయి మండలం కన్నెవీడు గ్రామంలో నిర్వహించిన రచ్చబండ కార్యక్రమంలో ఆమె పాల్గొని గ్రామస్థులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా గ్రామస్థులు ఉపాధి హామీ పథకంపై ఎదురవుతున్న సమస్యలను షర్మిల దృష్టికి తీసుకువచ్చారు. గ్రామంలో సగటున ప్రతి ఏడాది కనీసం నెల రోజుల పనిని కూడా కల్పించలేకపోతున్నారని శ్రామికులు ఆవేదన వ్యక్తం చేశారు. చేసిన పనికి వేతనాలు కూడా సకాలంలో చెల్లించడంలేదని తెలిపారు. మన్రేగా పథకాన్ని బలహీనపరిచే విధంగా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని షర్మిల విమర్శించారు. పథకం అమలులో లోపాలు కారణంగా గ్రామీణ కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆమె పేర్కొన్నారు. మన్రేగా పథకాన్ని పునరుద్ధరించి శ్రామికులకు పూర్తి హక్కులు కల్పించాల్సిన అవసరం ఉందని షర్మిల తెలిపారు. ఈ దిశగా కాంగ్రెస్ చేపడుతున్న కార్యక్రమాలకు ప్రజల మద్దతు ఇవ్వాలని ఆమె కోరారు.

## విద్యుత్ మౌలిక సదుపాయాల బలోపేతానికి రూ.6,000 కోట్లు



- రాష్ట్రవ్యాప్తంగా కొత్త సబ్ స్టేషన్లు
- విజయనగరం జిల్లాలో 220 కేవీ ప్రాజెక్టులు
- భవిష్యత్ అవసరాలకు విద్యుత్ వ్యవస్థ బలోపేతం

అమరావతి, మార్చి 5 :ఆంధ్రప్రదేశ్‌లో విద్యుత్ మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం భారీ పెట్టుబడులు పెట్టుతోంది. పెరుగుతున్న విద్యుత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని కొత్త సబ్ స్టేషన్ల నిర్మాణానికి సుమారు రూ.6,000 కోట్లు వెచ్చిం చనుంది. ఈ ప్రణాళికలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా పలు విద్యుత్ ప్రాజెక్టులను చేపడుతున్నారు. ముఖ్యంగా విజయనగరం జిల్లాలో 220 కేవీ విద్యుత్ ప్రాజెక్టుల నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. వీటి ద్వారా విద్యుత్ సరఫరా వ్యవస్థ మరింత బలపడుతుందని అధికారులు తెలిపారు. విద్యుత్ పంపిణీ వ్యవస్థను ఆధునీకరించడం ద్వారా వినియోగదారులకు స్థిర మైన విద్యుత్ సరఫరా అందించడం ఈ ప్రాజె క్టుల ప్రధాన లక్ష్యంగా ప్రభుత్వం పేర్కొంది. భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని విద్యుత్ మౌలిక సదుపాయాలను విస్తరించనున్నారు. ఈ చర్యలతో రాష్ట్రంలో విద్యుత్ రంగం మరింత బలోపేతం అవుతుం దని, అభివృద్ధి మరియు పారిశ్రామిక వృద్ధికి ఇది తోడ్పడుతుందని అధికారులు తెలిపారు.

## మచిలీపట్నంలో 'సన్ రైజ్ మెడోస్' ప్రారంభం



- సాచి ప్రాజెక్ట్స్ ఆధ్వర్యంలో రియల్ ఎస్టేట్ వెంచర్
- సొంతింటి కల సాకారం చేసే లక్ష్యం
- అత్యుత్తమ సదుపాయాలతో నిర్మాణం

మచిలీపట్నం, మార్చి 5 : మచిలీపట్నంలో సాచి ప్రాజెక్ట్స్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన "సన్ రైజ్ మెడోస్" రియల్ ఎస్టేట్ వెంచర్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రాజెక్టును ప్రారంభించి నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సొంతింటి కలను సాకారం చేసుకోవాలనుకునే వారికి "సన్ రైజ్ మెడోస్" వెంచర్ మంచి అవకాశంగా నిలుస్తుందని అన్నారు. ఆధునిక ప్రమాణాలతో, అన్ని రకాల సదుపాయాలతో ఈ ప్రాజెక్టు రూపుదిద్దుకుంటోందని పేర్కొన్నారు. ఈ వెంచర్ ద్వారా ప్రజలకు సౌకర్యవంతమైన నివాస వాతావరణం కల్పించేలా ప్రణాళిక రూపొందించినట్లు తెలిపారు. అత్యుత్తమ ప్రమాణాలతో గృహ నిర్మాణానికి అనువైన వాతావరణాన్ని అందించే దిశగా సాచి ప్రాజెక్ట్స్ ముందడుగు వేస్తున్నాయని అన్నారు. ప్రజలు సురక్షితంగా, సౌకర్యవంతంగా నివసించేలా మౌలిక సదుపాయాలు కల్పించడం ముఖ్యమని మంత్రి పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టు గృహ నిర్మాణ రంగంలో కొత్త అవకాశాలను తీసుకువస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## పదో తరగతి విద్యార్థులకు ఆర్టీసీ ఉచిత ప్రయాణం




- పరీక్షల రోజుల్లో ప్రత్యేక సౌకర్యం
- 6.42 లక్షల మంది విద్యార్థులకు ప్రయోజనం
- హాల్ టికెట్ చూపితే చాలు

అమరావతి, మార్చి 5 : ఆంధ్రప్రదేశ్‌లో పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని సంస్థ యాజమాన్యం ఆదేశాలు జారీ చేసింది. పరీక్షలకు వెళ్లే విద్యార్థులు ఇబ్బందులు పడకుండా ఉండేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు అధికారులు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 6.42 లక్షల మంది విద్యార్థులు 3,415 పరీక్షా కేంద్రాల్లో పరీక్షలు రాయనున్నారు. ఈ నేపథ్యంలో విద్యార్థులు సులభంగా పరీక్ష కేంద్రాలకు చేరుకునేందుకు ఆర్టీసీ ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. ఈ నెల 16 నుంచి ఏప్రిల్ 1 వరకు నిర్వహించే పరీక్షల సమయంలో విద్యార్థులు పల్లెవెలుగు, అల్ట్రా పల్లెవెలుగు మరియు సిటీ ఆర్డినరీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించవచ్చు. ఇంటి నుంచి పరీక్ష కేంద్రానికి వెళ్లేందుకు మరియు తిరిగి ఇంటికి చేరుకునేందుకు ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవచ్చు. బస్సులో ప్రయాణించే సమయంలో విద్యార్థులు తమ పదో తరగతి హాల్ టికెట్‌ను కండక్టర్‌కు చూపిస్తే సరిపోతుందని అధికారులు తెలిపారు. విద్యార్థులు ఈ సౌకర్యాన్ని ఉపయోగించుకుని సమయానికి పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు.

# సీతమ్మ సహనం, సేవాభావం అందరికీ ఆదర్శం

- సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంత రావు

ఖమ్మం, రాజముద్ర న్యూస్,

నేలకొండపల్లి కనకబండి సీతమ్మ సహనం, సేవాభావం నేటి ప్రజలకు ఆదర్శం అని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంత రావు, సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ అన్నారు. నేలకొండపల్లి మండలం లోని భైరవునిపల్లి గ్రామానికి చెందిన కనకబండి సీతమ్మ సంస్మరణ సభ సిపిఐ మండల కార్యదర్శి మారిశెట్టి వేంకటేశ్వరరావు, గ్రామ శాఖ కార్యదర్శి బాలిన కృష్ణంరాజు అధ్యక్షతన గురువారం నిర్వహించారు....ఈ సందర్భంగా వారు మాట్లాడారు. రామాయణం లో సీతమ్మ కు ఎంతో ఓపిక మనం చదువుకున్నాం కానీ ఈ కనకబండి సీతమ్మ ను 35 సంవత్సరాల గా మేము చూశాం అని పేర్కొన్నారు.సితయ్య జిల్లా నాయకుడు గా సర్పంచ్ గా ప్రజలలో నిలవడానికి కారణం సీతమ్మ అని తెలియజే శారు. గ్రామంలో సిపిఐ నీ మేజర్ పార్టీ గా నీలపటం లో సీతమ్మ సలహా, సూచనలు ప్రాముఖ్యమైనవన్నీ తెలియజేశారు.సీతమ్మ సేవలను గుర్తు చేసుకుంటూ, ఆమె ఆశయా లను నెరవేర్చాలని పిలుపునిచ్చారు.సీతమ్మ జీవితం నేటి తరానికి ప్రేరణ అని, ఆమె సేవలు ఎప్పటికీ మర్చిపోలేని తెలిపారు.సీతమ్మ కుటుంబ సభ్యులకు సిపిఐ పార్టీ తరుపున సంతాపం తెలియజేస్తూ, ఆమె ఆశయాలను నెరవేర్చడానికి పార్టీ సదా సిద్ధంగా ఉంటుంది అని తెలిపారు ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి,



జిల్లా కార్యవర్గ సభ్యులు కర్నాటి భాను ప్రసాద్, సిద్ధినేని కర్ణ కుమార్, ఐజేయు జిల్లా ఉపాధ్యక్షులు పొలంపల్లి నాగేశ్వరరావు, సిపిఐ మండల సహాయ కార్యదర్శి మల్లెబోయిన ఉపేందర్, మండల కార్యవర్గ సభ్యులు కర్నాటి నళిని రాణి, పాల్తియ శ్రీనివాసరావు, గ్రామ సర్పంచ్ గుండపనేని లక్ష్మణరావు, ఉప సర్పంచ్ ఆలేటీ ఉమామహేష్ గ్రామ శాఖ సభ్యులు వివిధ పార్టీల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

